విశాలాంధ్ర

ప్రకాశం బాపట్ల

మంగళవారం 11 నవంబరు 2025 8 పేజీలు

సర్వం సిద్ధం

- నేడు సీఎం చంద్రబాబు, మంత్రుల రాక
- లింగన్నపాలెంలో ఎంఎస్ఎంఈ పార్కు ప్రారంభోత్సవం
- ఏర్పాట్లను పర్యవేక్షించిన కలెక్టర్, ఎస్పీ

విశాలాంధ్ర-పిసీపల్లి : ప్రకాశం జిల్లా కనిగిరి నియోజకవర్గం పిసిపల్లి మండలం పెద ఇర్లపాడు పంచాయతీ పరిధిలోని లింగన్నపాలెం గ్రామంలో ఎంఎస్ఎంఈ పార్క్ ప్రారంభోత్సవానికి సర్వం సిద్ధమైనట్లు కలెక్టర్ పి.రాజాబాబు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాలా వీరాంజనేయ స్వామి, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి విచ్చేస్తున్న నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ పి.రాజబాబు అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక

మిగతా 2 లో ...

అర్జీల పరిష్కారంలో

స్పష్టత ఇవ్వాలి

కలెక్టర్ వినోద్‌కుమార్

విశాలాంధ్ర - బాపట్ల : పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారంలో స్పష్టత ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు. పీజీఆర్ఎస్ కార్యక్రమం స్థానిక కలెక్టరేట్‌లో సోమవారం జరిగింది. కలెక్టర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన అర్జీదారులు వినతి పత్రాల ద్వారా తమ సమస్యలను కలెక్టర్‌కు విన్నవించారు. తన పరిధిలోని వాటికి ఆయన అప్పటికప్పుడే పరిష్కార మార్గం చూపారు. కొన్నిటిని పరిశీలన మరికొన్నిటిని విచారించాలని సంబంధిత అధికారులకు ఆయన పుర మాయించారు. పీజీఆర్ఎస్‌లో 218 అర్జీలు

మిగతా 2 లో ...

సీఎం పర్యటనకు భారీ బందోబస్తు

ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు

విశాలాంధ్ర-పిసిపల్లి : ప్రకాశం జిల్లా కనిగిరి నియోజకవర్గం పిసిపల్లి మండలం పెద ఇర్లపాడు పంచాయతీ పరిధిలోని లింగన్నపాలెం గ్రామంలో రూ.20 కోట్ల వ్యయంతో 50 ఎకరాలలో ఏర్పాటుచేసిన ఎంఎస్ఎంఈ పార్క్ ప్రారంభోత్సవానికి నేడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విచ్చేస్తుండగా భద్రతా ఏర్పాట్లను ఎస్పీ హర్షవర్ధన్ రాజు, స్థానిక శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, అడిషనల్ ఎస్పీ జిల్లా అధికారులతో పరిశీలించారు. అనంతరం పర్యటన నిమిత్తం నియమించిన ప్రత్యేక అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి అధికారులకు పలు సూచనలు తెలియచేశారు. హెలిప్యాడ్ ప్రదేశం సభాస్థలంలో దయాస్ బ్యారికేడింగ్ విఐపి జనరల్ పబ్లిక్ పార్కింగ్ సభా ప్రాంగణముకు చుట్టూ ఉన్న ప్రాంతములను క్షుణ్ణంగా పరిశీలించి అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను సమీక్షించారు. సభా ప్రాంగణంచుట్టూ డ్రోన్ కెమెరాలతో క్షుణ్ణంగా పరిశీలించి, నిఘా ఉంచాలన్నారు. పోలీస్ శాఖ తరపున తీసుకోవాల్సిన ప్రత్యేక చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం వీవీఐపీ వాహనాల రాక సభా స్థలంలో దయాస్ పార్కింగ్ ఏరియా హెలిప్యాడ్ నుంచి దయాస్ వరకు ఉన్న రూట్‌ను స్టాల్స్ ప్రదేశమును క్షుణ్ణంగా పరిశీలించి పర్యటన సజావుగా జరిగేలా భద్రతా, బందోబస్త్ ఏర్పాట్లు చేయాలని పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వచ్చే ప్రదేశం వెళ్ళే ప్రదేశంలో ఎప్పటికప్పుడు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా అత్యంత పకడ్బందీగా భద్రతా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి పూర్తి స్థాయిలో బందోబస్తును ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా ఎస్పీ వెంట కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ఏఎస్పి కనిగిరి డిఎస్పి సాయి ఈశ్వర్ యశ్వంత్ కనిగిరి సిఐ ఖాజావలి పిసిపల్లి ఎస్సై కోటయ్య, సిబ్బంది ఉన్నారు.

భారీ బందోబస్తు : ముఖ్యమంత్రి పర్యటనకు 1200 మందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ హర్షవర్ధన్ రాజు తెలియజేశారు. అడిషనల్ ఎస్పీలు 03, డీఎస్పీలు 08 మంది, 20 మంది సిఐలు, 75 మంది ఎస్ఐలు, 900 మంది కానిస్టేబుళ్లు, 70 మంది మహిళా పోలీసులు, 150 మంది హోంగార్డులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. సీఎం సభ ప్రాంగణానికి వచ్చి వెళ్లేంతవరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు.

బిల్లులు చెల్లించే వరకు కదిలేది లేదు

- ప్రజా సేవలో రాజకీయాలు చేయొద్దు
- జడ్పీటీసీ వెన్న ఇందిరా
- సర్పంచుల ఆవేదనతో హోరెత్తిన సమావేశం హాలు
- సర్వసభ్య సమావేశాన్ని రద్దు చేసిన ఎంపీపీ భూలక్ష్మి

విశాలాంధ్ర - తర్లుపాడు : మండలంలోని అధికారులు ప్రజల కోసం పనిచేయాలని, రాజకీయ నాయకులు చెప్పినట్లు చేసి, తమ ఇష్టానుసారంగా, రాజకీయ నాయకుల కోసం రాజకీయాలు చేయవద్దని జడ్పిటిసి సభ్యురాలు వెన్న ఇందిరా అధికారుల తీరుపై మండిపడ్డారు. మండల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయం సమావేశపు హాలులో సోమవారం మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి అధ్యక్షత వహించారు. మండలంలోని సర్పంచులందరూ ఒక్కటిగా సభా వేదిక వద్దకు చేరుకొని పారిశుధ్య కార్మికుల జీతాలు, గ్రామాభివృద్ధి కోసం తాము ఖర్చు చేసిన బిల్లును తక్షణమే చెల్లించే వరకు సభను జరగనివ్వమని, నినాదాలు చేసి నిరసనను తెలిపారు. మండలంలోని సర్పంచ్లకు మద్దతుగా స్థానిక ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి,జడ్పిటిసి సభ్యురాలు వెన్న ఇందిరా,కోఆప్షన్ సభ్యులు షేక్ అక్బర్ అలీ,ఎంపీటీసీలు సర్పంచులకు మద్దతుగా వారితోపాటు కూర్చున్నారు.

పరిశీలించి బిల్లులు మంజూరు చేస్తాం

- తర్లుపాడు ఎంపీడీవో ఓ అన్నమ్మ

తాము ఇటీవల కాలంలోనే తర్లుపాడు మండల పరిషత్ కార్యాలయానికి వచ్చామని, సాధ్యమైనంత త్వరగా సర్పంచులు చేసిన పనులను పరిశీలించి, ఎవరెవరికి ఎంత మంజూరు చేయాలి, ఏ పనికి ఎంత మంజూరు చేయాలో పరిశీలించి త్వరలో సర్పంచుల బిల్లులను మంజూరు చేస్తామని సర్పంచ్లకు హామీ ఇచ్చారు.

పరిశ్రమలను ప్రోత్సహించాలి

చెన్నుపల్లి వెంకటరమణ

విశాలాంధ్ర-మద్దిపాడు : భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ గారి సారథ్యంలో ప్రకాశం జిల్లా అధ్యక్షులు సేగ్గం శ్రీనివాసరావు ఆదేశాలతో ఆత్మ నిర్భర్ భారత్‌లో భాగంగా ప్రతి ఇంట స్వదేశీ ఇంటింటా స్వదేశీ అనే కార్యక్రమం మద్దిపాడు మండలం మద్దిపాడు గ్రామంలో మద్దిపాడు మండలం అధ్యక్షులు చెన్నుపల్లి వెంకటరమణ ఆధ్వర్యంలో మద్దిపాడు మండలంలో గల శ్రీ నటరాజ కళా సమితిలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి బొద్దులూరి ఆంజనేయులు జిల్లా ఐటీ సెల్ కన్వీనర్ గుర్రం సత్యనారాయణ ప్రకాశం జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ దుంప కోటి రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా అధికార ప్రతినిధి బదులు ఆంజనేయులు గారు మాట్లాడుతూ స్వదేశీ స్వాభిమానం స్వలంబన ఒకటే మార్గం ఆత్మ నిర్భర్ భారత్ ఒకటే లక్ష్యం నిక్షిత్ భారత్ రోజువారి జీవితంలో సాధ్యమైనంత వరకు భారత ఉత్పత్తులని ఉపయోగించాలని తెలిపారు. మద్దిపాడు మండలం భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు చెన్నుపల్లి వెంకటరమణ మాట్లాడుతూ దిగువ చేసిన వస్తువులకు బదులుగా స్వదేశీ ప్రత్యాన్మాయలు పెంచుకోవాలని ఇంట్లోనూ పనిలోనూ సమాజంలోనూ భారతీయ ఉత్పత్తు లకు ప్రాధాన్య ది ఇవ్వాలని మన దేశ అన్నదాత లు చేతివృత్తి కళాకారులకు మద్దతు ఇచ్చి పరిశ్రమలను ప్రోత్సహించాలని ఈ సందర్భంగా తెలియ చేస్తూ కొత్త తరానికి స్వదేశీ ప్రాముఖ్యతను తెలియజేయాలని ఆయన పేర్కొన్నారు. స్వదేశీ వస్తువులనే వాడాలని వివరించారు. భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షులు కామిశెట్టి వెంకయ్య, ఎస్టీ మోర్చా అధ్యక్షులు చలంచర్ల వీరాంజనేయులు మండల కార్యదర్శి పోనూరి ఎలమంద నాగులుప్పలపాడు మండలం భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

చెకుముకి ప్రతిభా పరీక్షలు

విశాలాంధ్ర-మద్దిపాడు : మండలంలోని మద్దిపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం చెకుముకి ప్రతిభ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బి మాల్యాద్రి మాట్లాడుతూ విద్యార్థులు కు చెకుముకి పరీక్షలు ద్వారా నైపుణ్యం పెరుగుతుందని తెలిపారు. విద్యార్థులు చిన్నతనం నుంచి ప్రతిభా పరీక్షలు వ్రాయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు బివి సుబ్బారావు యు అమర్నాథ్ రవి శేఖర్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పంటల సస్యరక్షణ చేపట్టాలి

విశాలాంధ్ర-మద్దిపాడు : పంటలు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని వ్యవసాయ అధికారి జి స్వర్ణలత తెలిపారు సోమవారం మండలంలోని రాచవారిపాలెం గ్రామంలో వ్యవసాయ శాఖ వారి ఆధ్వర్యంలో మండల వ్యవసాయ అధికారి అధ్యక్షతన పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించటం జరిగింది. మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ముందుగా వర్షం వలన వరిపొలంలో ఉన్నటువంటి నీటిని బయటికి పంపాలని తెలిపారు .10 కేజీల పొ టాస్ ఎరువును పై పాటుగా చేయాలని తెలిపారు. అనంతరం గ్రామంలో సాగుచేసినటువంటి అద్దాల వెంకటసుబ్బయ్య వరి పొలం పరిశీలించటం జరిగింది. ఈ సందర్భంగాశనగలు మేలు రకం శనగ విత్తనాలు, అధిక దిగుబడి నిచ్చు శనగ పంటను సాగు చేయాలని తెలిపారు. మండలములోని అన్ని రైతు సేవా కేంద్రాలలో ఎరువులు రైతులకు అందుబాటులో ఉన్నాయని కావలసినవారు ఆధార్ కార్డు తీసుకొని రైతు సేవ కేంద్రంలోని మా గ్రామ వ్యవసాయ సహాయకులు ద్వారా ఎరువులు తీసుకోవాలని కోరారు. రైతులు కూడా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ పి.శేషయ్య వీఏఏ.ఎన్ ప్రసన్న ఆంజనేయులు గ్రామ రైతులు పాల్గొన్నారు.

రాచవారిపాలెం మాదిగ పల్లెను ప్రత్యేక కాలనీగా ఏర్పాటు చేయాలి

కొమ్ము సుజన్ మాదిగ

విశాలాంధ్ర-మద్దిపాడు : మద్దిపాడు మండలం గుండ్లకమ్మ నది పరివాహ ప్రాంతంలోని రాచవారిపాలెం మాదిగపల్లె, గుండ్లకమ్మ నదికి వరద పోటు వచ్చిన ప్రతిసారి ముంపునకు గురై, ఆకాలినీవాసులు తీవ్ర అగచాట్లు పడుతున్నారని ఆ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ కలెక్టర్‌ని కోరారు. రాచవారిపాలెం మాదిగ పల్లె కాలనీ వాసులతో కలిసి సుజన్ మాదిగ ఒంగోలులోని ప్రకాశం భవనంలోని కలెక్టర్ పి.రాజాబాబును కలిసి సమస్యను వివరించారు. 100 కుటుంబాలు రాచవారిపాలెం మాదిగపల్లె, ప్రత్యేకంగా గుండ్లకమ్మ నది పరివాహంలో నివసిస్తున్నారని, భారీ వర్షాలు వచ్చిన ప్రతిసారి, నది ఉప్పొంగి మాదిగ పల్లె మీదికి నీరు ప్రవహించి, ప్రతిసారి ఆస్తి నష్టం, ప్రాణ నష్టం సంభవిస్తూ, తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.

సర్వం సిద్ధం

(మొదటిపేజీ తరువాయి)

శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల కృష్ణతో కలిసి సభా వేదిక వద్ద జిల్లా అధికారులతో సమావేశమై రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ముందస్తు ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎంఎస్ఎంఈ పార్క్ ప్రారంభోత్సవానికి నేడు ప్రకాశం జిల్లా కనిగిరి నియోజకవర్గం పిసిపల్లి మండలం లింగన్నపాలెం గ్రామానికి ముఖ్యమంత్రి విచ్చేయుచున్న నేపథ్యంలో సదరు కార్యక్రమానికి సంబంధించి కేటాయించిన విధులను తూచాతప్పకుండా పాటిస్తూ అన్నీ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని పర్యటన విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. బందోబస్తు ఏర్పాట్లు సభాస్థలంలో దయాస్ బ్యారికేడింగ్ విఐపి, జనరల్ పబ్లిక్ పార్కింగ్ ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టేలా సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి వస్తున్న వివిఐపిలకు విఐపిలకు ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. స్థానిక శాసనసభ్యులు ఉగ్ర నరసింహారెడ్డితో కలసి హెలిప్యాడ్ బ్యారికేడింగ్ పార్కింగ్ సభ వేదిక సీటింగ్ ముందస్తు ఏర్పాట్లను పరిశీలించారు. సభ ప్రాంగణానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ముఖ్యమంత్రి సభ ప్రాంగణానికి వచ్చి వెళ్లేంతవరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జిల్లా యంత్రాంగం మొత్తం నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని తెలియజేశారు. జిల్లా కలెక్టర్ వెంట అడిషనల్ ఎస్పీ కనిగిరి ఆర్డీఓ కేశవర్ధన్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ట్రయల్ రన్ విజయవంతం : నేడు పిసిపల్లి మండలం లింగన్నపాలెం గ్రామంలో ఎంఎస్ఎంఈ పార్కు ప్రారంభోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వస్తుండడంతో సీఎం ప్రయాణించే హెలికాప్టర్‌తో అధికారులు ట్రయల్ రన్ నిర్వహించారు. హెలికాప్టర్‌ను చూసేందుకు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో ఆసక్తి చూపారు. ప్రకాశం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆధ్వర్యంలో హెలీ ప్యాడ్ వద్ద బందోబస్తు చర్యలు చేపట్టారు.

స్పష్టత ఉండాలి

(మొదటిపేజీ తరువాయి)

నమోదు అయ్యాయి. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను చిత్తశుద్ధితో పరిష్కరించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. తొలిసారిగా పిజిఆర్ఎస్‌లో ఫిర్యాదు వస్తే అధికారులు స్పందించి వారి అర్జీని పరిష్కరించాలన్నారు. ప్రజలు ఎవరైనా రెండు పర్యాయాలు దాటి అర్జీలు ఇస్తే నమోదు సమయంలోనే వారి ఆధార్ కార్డు అనుసంధానంతో పింక్ స్లిప్ ధ్రువీకరణ పత్రం వస్తుందన్నారు. గతంలో వారిచ్చిన అర్జీలు, వాటి పరిష్కారం వివరాలు వస్తాయన్నారు. ఆ క్రమంలోనే ఒక విశ్రాంత ఉద్యోగి కె.వెంకటప్రసాద్ పిజిఆర్ఎస్‌కు వచ్చి 8 అర్జీలు ఇచ్చారని తెలిపారు. వీక్షణ సమావేశం ద్వారా మండల స్థాయి అధికారులకు ఈ విషయంపై అవగాహన కల్పించారు. పింక్ స్లిప్ వస్తే వారి అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, తదుపరి తక్షణమే పరిష్కార మార్గం చూపాలన్నారు. అధికారులంతా మీ పరిధిలోకి వచ్చిన అర్జీని నాణ్యతతో తక్షణమే పరిష్కరించాలన్నారు. మొంథా తుపాను వల్ల నష్టపోయిన మత్స్యకారులు, చేనేతలకు నిత్యవసర సరుకులు, పరిహారాన్ని తక్షణమే పంపిణీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఇంకా ఇవ్వలేదనే ఫిర్యాదులు రాకూడదన్నారు. విభిన్న ప్రతిభావంతులు ప్రభుత్వ కార్యాలయాలకు రావడానికి ర్యాంప్, రైలింగ్ ఏర్పాటు చేయాలన్నారు. లిఫ్ట్ సౌలభ్యం ఏర్పాటుపై నివేదిక ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ భావన, డిఆర్ఓ జి.గంగాధర్ గౌడ్, బాపట్ల ఆర్డీఓ గ్లోరియా, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ నూతన సమితి ఏర్పాటు

విశాలాంధ్ర - కనిగిరి : కనిగిరి గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో ఏఐఎస్ఎఫ్ కనిగిరి నియోజకవర్గం సమితి ఆధ్వర్యంలో సోమవారం నూతన సమితిని ఎన్నుకున్నారు. ఏఐఎస్ఎఫ్ సభ్యత్వం అలాగే కళాశాలలో ఉన్న సమస్యల మీద ఏఐఎస్ఎఫ్ కనిగిరి నియోజకవర్గ కార్యదర్శి తాహీద్, కనిగిరి మండల కార్యదర్శి సయ్యద్ ఇర్ఫాజ్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు చేస్తున్న అన్యాయాలపై విద్యారంగా సమస్యల పరిష్కారానికై ప్రభుత్వ పనితీరును ప్రశ్నించారు. ఏఐఎస్ఎఫ్ జీవిత చరిత్ర ఉద్యమాలపై నూతన సమితి సభ్యులకు తెలియజేశారు. నూతన సమితి బాలికల విభాగం నుంచి ఎస్కే అప్సా (ప్రెసిడెంట్), జి కీర్తన (సెక్రెటరీ), వి ధనమ్మ (వైస్ ప్రెసిడెంట్), జి మనోహరి (జాయింట్ సెక్రెటరీ), జి మాధురి (ట్రెజరర్), బాలుర విభాగం నుంచి వి.శైలేష్ (ప్రెసిడెంట్), జే సంజయ్ కుమార్ (సెక్రెటరీ), కె.అఖిల (వైస్ ప్రెసిడెంట్), కె.చిట్టి (జాయింట్ సెక్రెటరీ), టి.వెంకీ (ట్రెజరర్)గా నూతన సమితిని ఎన్నుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ కనిగిరి టౌన్ సెక్రెటరీ గుడూరి సురేష్, ఏఐఎస్ఎఫ్ పట్టణ అధ్యక్షులు జీవన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

'పది' స్టడీ మెటీరియల్ పంపిణీ

విశాలాంధ్ర -కంభం: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం ఉర్దూ మీడియం విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను ఉప విద్యాశాఖాధికారి ఎం. శ్రీనివాసులు విద్యార్థులకు పంపిణీ చేసారు. మైనారిటీస్ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సెంటర్ ఫర్ ఎడ్యుకేషనల్ డెవలప్మెంట్ ఆఫ్ మైనారిటీస్ పంపిణీ చేసిన 10వ తరగతి ఉర్దూ మీడియం స్టడీ మెటీరియల్‌ను అందచేసిన సందర్భంగా డివైఈవో శ్రీనివాసులు మాట్లాడుతూ సంబంధిత స్టడీ మెటీరియల్ 10వ తరగతి విద్యార్థులకు బహుళ ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. ఈ కార్య క్రమంలో ఎంఈఓలు టి.అబ్దుల్ సత్తార్, టి.శ్రీనివాసులు, ఉపాధ్యాయులు వై.వీరనారాయణ, పీ.డి ఎస్.సుబ్రమణ్యం, సి.ఆర్పీ. మురళీమోహన్ పాల్గొన్నారు.

పేదల ఆరోగ్యానికి సీఎం సహాయ నిధి భరోసా

ఎమ్మెల్యే ముత్తుముల

విశాలాంధ్ర - గిద్దలూరు : ఆనారోగ్య పరిస్థితులతో ఆర్థికంగా సతమతమవుతున్న పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక భరోసానిస్తుందని అని ఏపీ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులు గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు. ఆర్థిక సమస్యలతో ఆరోగ్య చికిత్సకు ఇబ్బంది పడుతున్న పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 10వ విడతలో 74 మందికి, ముప్పై రెండు లక్షల ఇరవై ఆరు వేల రెండు వందల ముప్పై ఐదు రూపాయలు మంజూరు చేయించారు. సోమవారం ఉదయం గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలకు ఎటువంటి ఆరోగ్య సమస్య వచ్చిన ఎన్డీయే ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. నియోజకవర్గంలో ప్రజలకు ఏ ఆరోగ్య సమస్య వచ్చిన తనకు తెలియచేస్తే, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేస్తానన్నారు. పేదల ఆరోగ్యానికే ఎన్డీయే కూటమి ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తుందని, ఎవరు అధైర్య పడొద్దని, ఎన్డీయే ప్రభుత్వం చేసిన మంచిని ప్రతి ఒక్కరూ గుర్తు ఉంచుకోవాలని, ఇప్పటి వరకు గిద్దలూరు నియోజకవర్గంలో 645 మందికి రూ. 6 కోట్లకు పైగా ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందచేశామని, పేదలకు మేలు చేయటమే తమ ప్రభుత్వ లక్ష్యమని, రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, గ్రామ పంచాయతీ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

లింగన్నపాలెం సభను విజయవంతం చేయండి

టీడీపీ మండల అధ్యక్షులు రమేష్

విశాలాంధ్ర -సిఎస్ పురం : పీసీపల్లి మండలం లింగన్నపాలెంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు సభను విజయవంతం చేయాలని టిడిపి మండల అధ్యక్షులు బొబ్బురి రమేష్ అన్నారు. సోమవారం మండల కేంద్రమైన సిఎస్పురంలోని టిడిపి కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంఎస్ఎం ఈ ప్రారంభించుటకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వస్తున్నందున మండలంలోని టిడిపి కార్యకర్తలు అభిమానులు శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. నిరుద్యోగులకు స్కిల్ డెవలప్మెంట్ తో యువతకు ఉపాధి అవకాశాలు కలుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు బొమ్మన బోయిన వెంకటేశ్వర్లు మాజీ ఎంపీపీ తోడేటి అల్లారయ్య టౌన్ టిడిపి పార్టీ అధ్యక్షులు భక్తులు వెంకటాద్రి జనసేన బిజెపి నాయకులు జానపాదు రాజశేఖర్, ఇండ్ల వెంకట సత్యం, కె.మహబూబ్ బాషా కోనంగిపాల్గొన్నారు.

ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి

విశాలాంధ్ర-ముండ్లమూరు : అభయాంజనేయ స్వామి ఆశీస్సులతో ప్రజలు, అన్నదాతలు అందరూ సుభిక్షంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు వైయస్సార్ సిపి జిల్లా అధ్యక్షులు, దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ అన్నారు. మండలంలోని పులిపాడు గ్రామంలో నూతనంగా నిర్మించిన అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో సోమవారం ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు మేళ తాళాలతో స్వాగతం పలికారు. వేద పండితుల ఆశీర్వాదాలు అందుకుని స్వామివారికి కానుకలు సమర్పించారు. పూజారులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైయస్ ఆర్సీపీ మండల అధ్యక్షులు చింతా శ్రీనివాస్ రెడ్డి, వైసిపి జిల్లా కార్యదర్శి సూది దేవర అంజయ్య, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

పేదలంటే బాబుకు చులకన

విశాలాంధ్ర - గిద్దలూరు : పేదలంటే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు చులకనగా ఉందని పేద మధ్యతరగతి ప్రజలకు ఆరోగ్యానికి సంబంధించి వైద్య కళాశాలలను ప్రైవేటపరం చేసి ఉన్నత వర్గాల ద్వారా లబ్ధి పొందేందుకే ప్రయత్నం చేస్తున్నారని గిద్దలూరు వైఎస్ఆర్సిపి ఇన్చార్జి కెపి నాగార్జున రెడ్డి విమర్శించారు. గిద్దలూరులో మెడికల్ కాలేజీలు ప్రైవేటుపరం చేయొద్దు అంటూ కోటి సంతకాల సేకరణలో భాగంగా జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ ఐదు సంవత్సరాల కష్టాన్ని ప్రైవేటీకరణతో వేల కోట్ల రూపాయలు ఒక్క మాటతో ఇండ్లను కూల గొట్టినట్టు పొడవుతున్నారని అన్నారు. 12 తారీఖున జరిగే నియోజకవర్గం ర్యాలీ నిరసన కార్యక్రమాలకు భారీ ఎత్తుగా ప్రజలు పాల్గొని ప్రజా పోరాటానికి మద్దతుగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి టౌన్ అధ్యక్షుడు మానం బాలిరెడ్డి రాష్ట్ర నాయకుడు చే రెడ్డి శ్రీకాంత్ రెడ్డి వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

ప్రజా ఉద్యమ నిరసన ర్యాలీని విజయవంతం చేయండి

విశాలాంధ్ర- వెలిగండ్ల : మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ వైసీపీ అధ్యక్షులు, మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కనిగిరి నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ ఆధ్వర్యంలో ఈ నెల 12 ఉదయం 9:30 గంటలకు జరుగు ప్రజా ఉద్యమ నిరసన ర్యాలీ జయప్రదం చేయాలని ప్రకాశం జిల్లా వైసీపీ ఉపాధ్యక్షులు వెలిగండ్ల జడ్పిటిసి జిల్లా జడ్పిటిసి సంఘం అధ్యక్షులు గుంటక తిరుపతిరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో కోరారు. జగనన్న ప్రవేశపెట్టిన 17 మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేస్తూ కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై నిరసన తెలియజేయాలన్న వైసీపీ అధిష్టాన నిర్ణయం మేరకు కనిగిరిలోని పామూరు రోడ్డు నందుగల మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ ఇంటి వద్ద నుంచి పామూరు బస్టాండ్, చెప్పుల బజారు, ఎంఎస్ఆర్ రోడ్డు, వైయస్ఆర్ రోడ్డు మీదుగా ఆర్డీవో కార్యాలయం వరకు ఉద్యమనిరసన ర్యాలీ ఉంటుందని తెలిపారు. మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి మాట్లాడుతూ నిరసన నిరసన ర్యాలీలో మండలంలోని వైసిపి నాయకులు, అభిమానులు, ప్రజలు, విద్యార్థులు, ప్రజాసంఘాలు, వైసీపీ వివిధ అనుబంధ సంఘాల వారు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

సంగమేశ్వర దేవాలయంలో దామచర్ల సత్య పూజలు

విశాలాంధ్ర-పొన్నలూరు : మండలంలోని చెన్నుపాడు గ్రామం శివారులో ఉన్న సంగమేశ్వర దేవాలయంలో సోమవారం దామచర్ల సత్యనారాయణ ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని ఆ శివుని ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎప్పటిలాగే ఈ సంవత్సరం కూడా వనభోజనాల కార్యక్రమం చేపట్టడం జరిగిందని, దేవాలయం అభివృద్ధికి ఎంతగానోత తోడ్పడ్డామని ఆయన అన్నారు. పర్యటక శాఖగా అభివృద్ధి చేస్తామని, కూటమి ప్రభుత్వంలో సంగమేశ్వర ప్రాజెక్టును పూర్తి చేస్తామని తెలిపేరు. గత ప్రభుత్వం 5 సంవత్సరాలు అభివృద్ధికి ఎక్కడ తోడ్పడలేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసి చైర్మన్ గొర్రెపాటి రామయ్య చౌదరి, మండల అధ్యక్షుడు అనుమోల సాంబశివరావు, మాజీ ఎంపీపీ కొండ్రగుంట శ్రీనివాసరావు,జరుగుమల్లి మండల అధ్యక్షుడు పోకూరి రవికుమార్ మండల సీనియర్ నాయకులు కర్ణ కోటిరెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు మండవ ప్రసాద్, మాజీ సర్పంచ్ పల్లపోతు ప్రసాద్, మండల నాయకులు గుమ్మళ్ల వెంకట్రావు, మండవ మురళీమోహన్, పల్లపోతు రమేష్ బాబు, ముప్పాళ్ళ పిఏసిఎస్ చైర్మన్ మన్నెం రమణయ్య సర్పంచ్ షేక్ చిన్న మస్తాన్, వెంకట్రావు ఆరు మండలాల టిడిపి అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సమస్యల సాధనకు ఎస్టీయూ కృషి

విశాలాంధ్ర-పుల్లలచెరువు : రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం పుల్లలచెరువు మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులచే సభ్యత్వ నమోదు కార్యక్రమం సోమవారం నిర్వహించబడింది. మండలంలోని ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లో పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధిస్తూ, ప్రభుత్వ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడంలో తమ వంతు పాత్రను పోషిస్తున్నారని, అదే సమయంలో ఉపాధ్యాయుల హక్కులు మరియు సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటం కొనసాగిస్తూనే ఉన్నారని పేర్కొన్నారు.ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న మూడు డీఏలను తక్షణమే మంజూరు చేయాలని, కొత్త పిఆర్సి కమిషన్‌ను నియమించి తగినంత ఐఆర్‌ను ప్రకటించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎం పూర్ణయ్య, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు డి.రామదాసు, రాష్ట్ర కౌన్సిలర్ ఎం.లక్ష్మీనారాయణ, గౌరవ అధ్యక్షులు ఎం కోటేశ్వరరావు, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి ఆర్ దేశానాయక్ పాల్గొన్నారు.

మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా

ర్యాలీని జయప్రదం చేయండి

విశాలాంధ్ర - దర్శి: మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ 12న ర్యాలీని జయప్రదం చేయాలని దర్శి ఎమ్మెల్యే ప్రకాశం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి కోరారు. మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో విద్యార్థులు యువకులు మహిళలు ప్రజలు రాజకీయ పార్టీలతో కలిసి ఈ ర్యాలీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రధానంగా గత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 17 మెడికల్ కాలేజీలను రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించి పేద విద్యార్థులకు మెడికల్ విద్యను అందించాలని దృఢ సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని మొదలుపెట్టారని ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేవలం కక్షపూరితంగా జగన్ ప్రారంభించిన మెడికల్ కాలేజ్ లను పిపిపి విధానంలో ప్రైవేట్ వ్యక్తులకు దోచిపెట్టడానికి పూనుకొని మధ్యతరగతి ప్రజలకు విద్యను వైద్యాన్ని దూరం చేయాలని కుట్ర చేస్తుందని అన్నారు. కావున మెడికల్ కాలేజ్ ప్రైవేట్ కరణకు వ్యతిరేకంగా ఈనెల 12వ తేదీ దర్శి పార్టీ ఆఫీస్ నుంచి ఎమ్మార్వో ఆఫీస్ వరకు జరుగు ర్యాలీలో వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ దర్శి మండల పార్టీ అధ్యక్షులు వెన్నపూస వెంకటరెడ్డి తాళ్లూరు మండల పార్టీ అధ్యక్షులు తూము వెంకటసుబ్బారెడ్డి ముండ్లమూరు మండల పార్టీ అధ్యక్షులు చింత శ్రీనివాసరెడ్డి కురిచేడు మండల పార్టీ అధ్యక్షులు ఎన్నాబత్తుల సుబ్బయ్య దొండకొండ ఎంపీపీ మురళి కురిచేడు జడ్పిటిసి ముసుం నాగిరెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పోషం మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర ట్రేడ్ యూనియన్ కార్యదర్శి షేక్ సైదా, జిల్లా సెల్ అధ్యక్షులు దేవప్రసాద్, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు కొల్లా భాస్కర్, వైస్ ఎంపీపీ సోము దుర్గా రెడ్డి, సూది దేవర అంజయ్య, ఇత్తడి దేవదానం, బండి గోపాల్ రెడ్డి, కేసరి రాంబుపాల్ రెడ్డి, వేమిరెడ్డి చెన్నా రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు పర్యాటకంతో విజ్ఞానం, వినోదం

విశాలాంధ్ర - కంభం : విద్యార్థులకు క్షేత్ర స్థాయి పర్యటనతో వినోదాన్ని, విజ్ఞానాన్ని సొంతం చేసుకోవచ్చని ప్రధానోపాధ్యాయుడు చెన్నకేశవుల.భాస్కర్ నాయుడు అన్నారు. కార్తిక మాసంను పురస్కరించుకొని సోమవారం మండలంలోని ఎన్ఆర్ తురిమెళ్ల ప్రాథమిక పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు వీరభద్ర స్వామి ఆలయ ప్రాంతంలో క్షేత్ర పర్యటనకు వెళ్ళారు. ఈ సందర్భంగా పచ్చని పంటపొలాలను,పరీవాహక ప్రదేశమైన గుండ్లకమ్మ వాగును, పవిత్ర ఆలయ నిర్మాణాలను తిలకిస్తూ వాటి ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియచేసారు. విద్యార్థులు క్షేత్ర పర్యటనలో భాగంగా పంట పొలాల పరిరక్షణ,నీటి వనరుల లభ్యత, పురాతన ఆలయాల నిర్మాణ తీరు తెన్నులను పరిశీలించి విద్యార్థులకు వివరించారు సామాజిక, సాంస్కృతిక, ఆధ్యాత్మిక అంశాలను అవగాహన చేసుకున్నారని, క్షేత్ర పర్యటనలో అనుభూతులు చిరకాలం గుర్తుంటాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జ్యోతి లక్ష్మమ్మ, సిఆర్పీ.అనురాధ,వంట నిర్వాహకులు ఆదెమ్మ, లక్ష్మమ్మ పాల్గొన్నారు.

హాకీ పోటీలకు మైనంపాడు విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర-టంగుటూరు : ఈ నెల 7వ తేదిన మైనంపాడు గవర్నమెంట్ హైస్కూల్ నందు జరిగిన 69వ స్కూల్ గేమ్స్ జిల్లా హాకీ సెలక్షన్స్ నందు అండర్-14 విభాగంలో హర్షిత, రామభారతి, భావన, కీర్తి ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు చుండూరి చలపతిరావు ఒక ప్రకటనలో తెలిపారు. అదే విధంగా అండర్-17 విభాగంలో రుషి, సుఖేష్, తేజ, కౌశిక్ వీరు ఈ నెల 27 నుండి 29 వరకు కడప జిల్లా పులివెందులలో, అండర్ -14 వారు ఈ నెల 22 నుండి 24 వరకు తిరుపతి జిల్లా చంద్రగిరిలో జరుగు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు చుండూరి చలపతిరావు, పీఈటీ కౌసల్య తెలియజేసారు. వీరిని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు వీరికి అభినందనలు తెలియజేసారు.

నగదు లావాదేవీల పారదర్శకత

వెలుగు ఏపిఎం హనుమంతరావు

విశాలాంధ్ర-ముండ్లమూరు : స్వయం సహాయక సంఘాల మహిళలు నిర్వహిస్తున్న నగదు లావాదేవీలకు సంబంధించి పారదర్శకత ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం మన డబ్బులు, మన లెక్కలు యాప్ తీసుకురావడం జరిగిందని వెలుగు ఏపిఎం ఎం హనుమంతరావు అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో సోమవారం ఎలక్ట్రానిక్ మహిళ (ఈనారి) ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామ సంఘ పరిధిలో 10 గ్రూపులకు ఒక ఈనారి చొప్పున నియమించి సంఘ సభ్యులు లావాదేవీల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీలు పి సరళ దేవి, పి ఈశ్వరి, సీసీలు సుచంద్రా, రత్న కుమారి, అకౌంటెంట్ మార్తమ్మ పాల్గొన్నారు.

35 మంది గర్భిణీలకు వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని గొట్లగట్టు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన పథకం కింద 35 మంది గర్భిణీలకు వైద్య పరీక్షలు నిర్వహించి నట్లు వైద్యాధికారి ఎస్వీ బాలయ్య సోమవారం తెలిపారు. వారికి రక్త పరీక్షలు, బీపీ ,షుగర్ వంటి పరీక్షలు నిర్వహించామని అవసరమైన వారికి స్కానింగ్ పరీక్షలు నిమిత్తం సిఫార్సు చేయడం జరిగిందన్నారు. అవసరమైన వారికి మందులు అందజేశామన్నారు. ఆయన మాట్లాడుతూ పోషక విలువలుండే పాలు గుడ్లు, ఆకుకూరలు కూరగాయలు ఎక్కువగా తీసుకోవాలని, వారికి ఆరోగ్య సూచనలు సలహాలు చేశారు. ప్రతినెల 9,10 తేదీల్లో గర్భిణులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వారికి మందులు అందజేయడం జరుగుతుందని, ఏదైనా సమస్యలు తలెత్తితే వారిని ఒంగోలు రిమ్స్ కు పంపడం జరుగుతుందన్నారు. ఎం ఎల్ హెచ్ పి గౌతమ్ స్టాఫ్ నర్సు గర్భిణీలు పాల్గొన్నారు.

బీజేపీ నియోజకవర్గాల ఇన్‌చార్జిల నియామకం

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : భారతీయ జనతా పార్టీ ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి తంగిరాల అశోక్ రెడ్డి ఎర్రగొండపాలెం, మార్కాపురం, దర్శి నియోజకవర్గలకు ఇన్చార్జిలను నియమిస్తున్నట్లు జిల్లా పార్టీ అధ్యక్షులు శ్రీనివాసులు తెలియజేశారు. గతంలో ఉన్నటువంటి నియోజకవర్గాల ఇన్చార్జి వ్యవస్థను రద్దు చేస్తూ కొత్తగా జిల్లా ప్రధాన కార్యదర్శిలకు నియోజకవర్గ ఇన్చార్జి బాధ్యతలను అప్పజెప్పడం జరిగింది. అని తెలిపారు. తంగిరాలఅశోక్ రెడ్డికి పశ్చిమ ప్రకాశంలో కీలకమైన ఈ మూడు నియోకవర్గాలకు ఇన్చార్జిగా ఇవ్వడం వల్ల బిజెపి పార్టీ మరింత పురోగతి సాధించే దిశగా ఉంటుందని ,ఈ నియోజకవర్గాలలో పార్టీ మరింత బలోపేతం అవుతుంది అని, బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు అశోక్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేసి ఆశావాహం వ్యక్తం చేశారు.

కార్తీక దీపాలంకరణ, సరస్వతి పూజ

విశాలాంధ్ర-టంగుటూరు : మండలంలోని తూర్పునాయుడుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో కార్తీక మాసం సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులు ఏర్పాటుచేసిన దీపాలంకరణ సరస్వతి పూజ కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు ఎన్వి సుధారాణి ద్వారా దీపోత్సవం సరస్వతి పూజ పాఠశాల విద్యార్థుల ఉపాధ్యాయులు నిర్వహించారు. పాఠశాల సిబ్బంది పి సురేష్ రామాంజనేయులు నాసరవల్లి ఉపాధ్యాయులు కే.మాధురి నిర్మలదేవి ఉమాదేవి ఈశ్వరమ్మ జ్యోతి సరస్వతి రాజ్యలక్ష్మి పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యుత్తు స్తంభాలకు నోచుకోని ఎస్సీ కాలనీ

విశాలాంధ్ర-మార్కాపురం : మార్కాపురం పట్టణంలోని స్థానిక శ్రీకర్ హాస్పిటల్ ఎదురు బజారులో దశాబ్దాల కాలం గడచిన విద్యుత్తు స్తంభాల ఏర్పాటుకు ఈ కాలనీ నోచుకోలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ ఈ బజారులో 15 కుటుంబాలు నివాసం ఉంటున్నాయని అయినా ఎటువంటి విద్యుత్తు లైన్లు ఏర్పాటు చేయలేదని తెలిపారు. ఈ ప్రాంత ప్రజలు 30 సంవత్సరాల నుండి పక్క బజారులో ఉన్నటువంటి విద్యుత్తు స్తంభాలకు కనెక్షన్లు తీసుకొని విద్యుత్తు అవసరాలను తీర్చుకుంటున్నామని తెలిపారు. సాయంత్రం వేళల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అన్నారు. గత ప్రభుత్వాలకు, అధికారులకు మా సమస్యను విన్నవించిన, ఆ సమస్యను విని వదిలేసారని పేర్కొన్నారు. ఈదురు గాలులు వీచిన, వర్షాలు పడిన పక్క బజారు నుండి విద్యుత్ తీగలకు దూరం పెరిగి తీగలు తెగిపోవడం వల్ల నిత్యం విద్యుత్ సమస్యకు గురవుతున్నామని తెలిపారు. ఈ ప్రభుత్వంలోనైనా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని విద్యుత్తు స్తంభాలను ఏర్పాటు చేసి మా సమస్యను పరిష్కరించాలని కాలనీ వాసులు కోరారు.

లింగన్నపాలెం సభను విజయవంతం చేయండి

విశాలాంధ్ర -వెలిగండ్ల: లింగన్నపాలెంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సభను విజయవంతం చేయాలని టిడిపి మండల అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని టిడిపి కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంఎస్ఎం ఈ ప్రారంభించుటకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వస్తున్నందున మండలంలోని టిడిపి కార్యకర్తలు అభిమానులు శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ తెలుగు యువత అధ్యక్షులు కర్నాటి భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

ఏపీటీఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర - అద్దంకి : ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ అద్దంకి మండల శాఖ కార్యవర్గ సమావేశం కార్యాలయంలో సోమవారం జరిగింది. సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా అనపర్తి రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శిగా మాలాది నాగరాజు తో పాటు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో పాల్గొన్న జిల్లా ఉపాధ్యక్షులు చెంచు రామారావు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఏపీటీఎఫ్ నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఫెడరేషన్ ఆశయాలు లక్ష్యాలు నిబంధనలను అందరూ కట్టుబడి ఉండాలన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - పర్చూరు : మండలంలోని అన్నంబోట్లవారిపాలెం గ్రామానికి చెందిన దుద్దేంపూడి కిరణ్ కుమార్ కుమారుడి రిసెప్షన్ వేడుకకు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

రాష్ట్ర ఖోఖో జట్టుకు చెరుకుపల్లి విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర - చెరుకుపల్లి : విద్యార్థుల మానసికోల్లాసానికి శరీర దారుఢ్యానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని చెరుకుపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాటూరి లక్ష్మీనారాయణ అన్నారు. జిల్లాస్థాయి అండర్ -14, 17 బాల బాలికల జిల్లా స్థాయి ఎంపికలు శనివారం వినుకొండ లయోలా ఉన్నత పాఠశాలలో జరిగాయి. అండర్ -14 బాలికల విభాగంలో ఏమినేని దివ్యశ్రీ అండర్-17 బాలికల విభాగంలో తుమ్మ ఉమా హర్షిత కాటూరి వాసంతి బాలుర విభాగంలో పంది లీలా మోహన్ కృష్ణ ఎంపికయ్యారని ఆయన తెలిపారు.వారు ఈ నెల 23వ తేదీన విజయనగరం జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని ఆయన అన్నారు. వ్యాయామ ఉపాధ్యాయులు కాటూరి శ్రీనివాసరావు (చింతయ్య) ను వారు అభినందనలు తెలిపారు. విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

కొత్తపేట నారాయణ స్కూల్‌లో స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్

విశాలాంధ్ర - వేటపాలెం : మండల పరిధిలోని కొత్తపేట నారాయణ స్కూల్‌లో నర్సరీ, పీపీ-1, పీపీ-2 విద్యార్థుల కోసం నిర్వహించిన స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. చిన్న వయసు లోనే విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, నాయకత్వ నైపుణ్యాలు, సామాహిక చైతన్యం పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని స్కూల్ ప్రిన్సిపల్ నిరూపమ తెలిపారు. విద్య అంటే కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా వ్యక్తిత్వ వికాసానికి దారి చూపే ప్రక్రియ అని పేర్కొంటూ, ఈ రకమైన కార్యక్రమాలు విద్యార్థుల్లో ధైర్యం, స్పష్టత, ఆత్మనిబ్బరత పెంచి భవిష్యత్తులో సమాజానికి సేవ చేసే పౌరులుగా తయారు చేస్తాయని చెప్పారు. తల్లిదండ్రులు కూడా పిల్లల కాన్ఫిడెన్స్, ప్రెజెంటేషన్, ప్రోగ్రెస్ రియల్ టైమ్‌లో అర్థమయ్యే అవకాశాన్ని ఈ మోడల్ ఇస్తోందన్నారు. కార్యక్రమంలో చిన్నారులు తమ ప్రతిభను ప్రదర్శించి అందరిని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, సిబ్బంది పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.

యువత మోసగాళ్లు ఉచ్చులో పడొద్దు

- జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్

విశాలాంధ్ర - బాపట్ల : ఉద్యోగాలు ఇస్తామని చెప్పి డబ్బులు అడిగే మోసగాళ్ల ఉచ్చులో పడొద్దని జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ సూచించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల వినతులను ఎస్పీ గారు స్వయంగా స్వీకరించి, వారితో ముఖాముఖీ మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వినతులను చట్టపరంగా విచారించి నిర్ణీత గడువులోగా పరిష్కరిస్తామని అర్జీదారులకు భరోసా కల్పించారు. చట్టపరంగా విచారించి నిర్దిష్ట గడువులోగా అర్జీలను పరిష్కరిస్తామని అర్జీదారులకు భరోసా కల్పించారు. హోంగార్డు పోస్టులు ఇతర ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి ముందుగా డబ్బులు తీసుకుని ప్రజలను మోసం చేసే దళారుల మాటలు నమ్మి ఎవరూ మోస పోవద్దని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు పూర్తిగా ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా జరుగుతాయని పేర్కొన్నారు. ఎవరైనా ఉద్యోగం ఇప్పిస్తానని డబ్బులు అడిగితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. సోషల్ మీడియా లేదా అనధికారిక ప్రకటనలను నమ్మ కూడదని, ప్రజలు జాగ్రత్తగా ఉండి ఇలాంటి మోసగాళ్ల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.జూమ్ ద్వారా జిల్లాలోని పోలీస్ అధికారులతో వర్చువల్ విధానంలో మాట్లాడారు. వచ్చిన అర్జీదారుల సమస్యలను అడిగి తెలుసుకుని, వారి సమక్షంలోనే సంబంధిత పోలీస్ అధికారులతో వర్చువల్ విధానంలో మాట్లాడి అర్జీదారుల సమస్యలను చట్టపరంగా విచారించి నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. భార్యాభర్తలకు సంబంధించిన వివాదాలు వస్తే వీలైనంత వరకు ఇరువురికి కౌన్సెలింగ్ నిర్వహించి వారి మధ్య ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. సఖీ వన్ స్టాప్ సెంటర్ సేవలను సద్వినియోగం చేసుకొని వారి ద్వారా కూడా కౌన్సెలింగ్ నిర్వహించాలని పోలీస్ అధికారులకు తెలిపారు. కుటుంబ వివాదాలు, ఉద్యోగాల పేరిట మోసాలు, ఆర్థిక లావాదేవీల మోసాలు, స్థల లాలకు సంబంధించిన వివాదాలు ఇతర పలు సమస్యల పరిష్కారం కోసం మొత్తం 62 మంది అర్జీలు స్వీకరించడం జరిగిందని ఎస్పీ తెలిపారు. సీసీఎస్ డీఎస్పీ పి. జగదీష్ నాయక్, పిజిఆర్ఎస్ ఇన్‌స్పెక్టర్ యు. శ్రీనివాసరావు, మహిళా ఎస్ఐ రాజ్యలక్ష్మి, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది, అలాగే వర్చువల్ విధానంలో జిల్లాలోని పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

దేవాంగ సంక్షేమ సంఘం కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర - వేటపాలెం : బాపట్ల జిల్లా దేవాంగ సంక్షేమ సంఘం కార్యాలయాన్ని చల్లారెడ్డిపాలెం పంచాయతీ రాజీవ్ స్వగృహ కాలనీలో రిటైర్డ్ హౌసింగ్ అధికారి పింజల బాలచంద్రరావు గృహంలో నూతనంగా ప్రారంభించారు. ఈ కార్యాలయాన్ని ఏపీ దేవాంగ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు, శ్రీనివాస ఉమా రామలింగేశ్వర నిత్య అన్నదాన దేవాంగ సత్రం సంయుక్త కార్యదర్శి వసుమర్తి మల్లికార్జునరావు ప్రారంభించారు. మహిళా విభాగం అధ్యక్షులు బండ్ల తిరుమలాదేవి, విద్యాసంస్థల మాజీ కరస్పాండెంట్ బండ్ల శరత్ బాబు వేద్వేరుగా కార్యాలయ గదులను ప్రారంభించారు. అనంతరం దేవాంగ సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షులు డాక్టర్ బట్ట బద్రీనాథ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీ దేవాంగ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి యారాసు అరుణ్ బాబు, దేవల మన బ్రహ్మదేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఉలుకుల మోహన్‌రావు, కొసనం నాగమాంబ, రిటైర్డ్ లెక్చరర్ బాపట్ల జిల్లా దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షులు కూర్మ రాహుల్ జి, బండ్ల బాబు, అసోసియేట్ ప్రెసిడెంట్ భూసం శ్రీనివాసరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ చింత రాము, కోశాధికారి బుద్ధి బుచ్చవా చారి, సీనియర్ దేవాంగ ప్రతినిధులు పీకే సుబ్బారావు, గౌరవ సలహాదారులు పిచ్చుక భార్గవ రామలింగేశ్వరరావు, జాయింట్ సెక్రటరీ నాసిక శివాజీ, కన్వీనర్ చల్లా విజయ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్ర రూపానందం, కార్యదర్శి గుంటూరు బ్రహ్మం, కోఆర్డినేటర్ గుత్తి ప్రసాద్, దేవన గంగాధర్, దోగుపర్తి రాజేష్ మాచర్ల సాంబయ్య, ఉలుగుల రామాంజనేయులు, కర్ణ పోలయ్య, ఏరాసు గణపతి, ఎర్ర నాగ మల్లేశ్వరి, నాసిక శైలజ, బుద్ధి దుర్గ, రాష్ట్ర, జిల్లా దేవాంగ సంఘ ప్రతినిధులు, సభ్యులు, మహిళా విభాగ సభ్యులు, గౌరవ సభ్యులు , చేనేత పూరి దేవాంగ ప్రజలు పాల్గొన్నారు. కార్తీకమాసం సందర్భంగా ఈ సందర్భంగా కార్తీక వనభోజనాలు కూడా నిర్వహించారు.

'పది' పరీక్షా కేంద్రాలను ఉప విద్యాశాఖాధికారి పరిశీలన

విశాలాంధ్ర - బేస్తవారిపేట : మండలంలోని పిటికాయగుల్ల, స్థానిక జిల్లా పరిషత్ బాలుర, బాలికోన్నత పాఠశాలల పదో తరగతి పరీక్షా కేంద్రాలను మార్కాపురం ఉప విద్యాశాఖాధికారి శ్రీనివాసరెడ్డి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్రాల్లోని సౌకర్యాలు, విద్యాశక్తి ప్రోగ్రాం తదితర అంశాలను పరిశీలించి, ఆయా ప్రధానోపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. బాలుర ఉన్నత పాఠశాలలో నిర్మిస్తున్న గ్రంథాలయం గదిని, పుస్తకాలను నిషితంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బేస్తవారిపేట, కంబం మండలాల ఎంఈఓలు ఎన్. మధుసూదనరెడ్డి, సీవీ రమణారెడ్డి, అబ్దుల్ సత్తార్, శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయులు శ్రీదేవి, భాస్కర రావు తదితరులు పాల్గొన్నారు.

శ్మశానవాటికలో చేతిపంపు ఏర్పాటు

విశాలాంధ్ర - సంతమాగులూరు : బండివారి పాలెంలో ప్రజల అవసరాల నిమిత్తం నూతనంగా చేతిపంపులు ఏర్పాటు చేశారు. ఆ గ్రామ మాజీ సర్పంచ్ పసుపులేటి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో మెకానిక్ షేక్.సైదా తన సిబ్బందితో కలిసి ఎస్సీ కాలనీ శ్మశానవాటిక వద్ద, గ్రామంలోని ప్రధాన రహదారి వెంట చేతిపంపులను ఏర్పాటు చేశారు. సోమవారం నూతన సామగ్రిని బిగించి, నీటి సరఫరా అవుతుందా లేదని పరీక్షించారు. మృతుల ఖననం చేసేందుకు శ్మశానవాటిక వచ్చే కాలనీవాసులు నీటి కోసం ఎదుర్కొంటున్న సమస్య పరిష్కారం కావడంతో కృతజ్ఞతలు తెలియజేశారు.

12న వైసీపీ నిరసన ర్యాలీని జయప్రదం చేయాలి

విశాలాంధ్ర -అద్దంకి : ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడాన్ని వ్యతిరేకిస్తూ మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు ఈనెల 12న అద్దంకిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహిస్తున్నట్లు పట్టణ వైసీపీ అధ్యక్షులు కాకాని రాధాకృష్ణమూర్తి తెలిపారు. సోమవారం పార్టీ కార్యాలయంలో వైసీపీ ప్రజా ఉద్యమం పోస్టర్స్ ను ఆవిష్కరించారు. వైసిపి నాయకులు మాట్లాడుతూ ఈనెల 12న అద్దంకి 20 అవార్డు వైఎస్ఆర్ విగ్రహం వద్ద నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి తాసిల్దార్ కు వినతి పత్రం సమర్పిస్తామన్నారు. కార్యక్రమానికి వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్యామలాదేవి హాజరవుతున్నట్లు తెలిపారు.

రహదారుల ఇరువైపుల

ముళ్ళ కంప, చెట్లు తొలగింపు

విశాలాంధ్ర కథనానికి స్పందన

విశాలాంధ్ర - నిజాంపట్నం : మండలంలోని ప్రధాన రహదారులకు ఇరువైపులా ముళ్ళ కంప చెట్లు ఏపుగా పెరిగి రహదారి అంచులను కమ్మేయ డంతో రాకపోకలకు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్న సమస్యపై విశాలాంధ్ర దినపత్రికలో గత సెప్టెంబర్ నెలలో "ముళ్ళ కంప చెట్లను తొలగించండి" అనే కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే.ఆ కథనానికి స్పందించిన ఆర్అండ్‌బీ శాఖ అధికారులు సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టారు.ఆముదాలపల్లి పంచాయతీ పరిధిలోని కొమరవోలు రొయ్యల ఫ్యాక్టరీ సమీపంలో ఉన్న నిజాంపట్నం - రేపల్లె ప్రధాన రహదారికి ఇరువైపులా ఏపుగా పెరిగిన ముళ్లకంప చెట్లను అధికారులు తొలగించారు. ప్రస్తుతం నిజాంపట్నం మండల పరిధిలోని ఇతర రహదారుల వెంబడి ఉన్న ముళ్ళ చెట్ల తొలగించా రు. దీంతో రహ దారిపై రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకపో వటంతో వాహనదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

కాలానుగుణ రోగాల నియంత్రణకు ముందస్తు చర్యలు: నేతాజీ

విశాలాంధ్ర - కారంచేడు : మండల వ్యాప్తంగా కాలానుగుణ రోగాలు వ్యాపించకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామని మండల అభివృద్ధి అధికారి నేతాజీ తెలిపారు. ఇటీవల తుపాను సమయంలో గ్రామాలలో ఎక్కడా నీరు నిల్వ లేకుండా పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధతో వెంటనే చర్యలు చేపట్టడం వలన రోగాల వ్యాప్తి ప్రమాదం తగ్గించగలిగామని పేర్కొన్నారు. గ్రామాల పరిశుభ్రత, కాలువల శుభ్రపరిచడం, నీటిస్థిరీకరణ లేకుండా వాతావరణాన్ని నిలబెట్టడం ఇప్పుడు కాలానుగుణ రోగాల నివారణలో అత్యంత కీలకమని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సందర్భంలో ప్రతి గ్రామంలో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని, ఇది పర్యావరణానికి హాని చేయడం మాత్రమే కాకుండా నిల్వ నీటికి కారణమై దోమల పెరుగుదలను పెంచి జ్వరాలు, ఇతర రోగాలకు దారితీస్తుందని వివరించారు. గ్రామాల అభివృద్ధి, ఆరోగ్య పరిరక్షణ, ప్రజాసహకారం - ఇవన్నీ ఒకదానితో ఒకటి ముడిపడి ఉంటాయని, అందుకే ప్రతి పౌరుడూ ప్లాస్టిక్ వినియోగాన్ని త్యజించి పర్యావరణానికి సహజమైన మార్గాలను పాటించాలని ఎంపీడీవో కోరారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర - అద్దంకి : విద్యుత్ మరమ్మతుల కారణంగా మంగళవారం అద్దంకిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఏ డి ఈ దామోదరం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రవి బార్ రెసా ్టరెంట్ నుండి భవానీ సెంటర్ వరకు రోడ్డుకు ఇరువైపులా ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తామన్నా రు. వినియోగదారులు సహకరించి ముందస్తు ఏర్పాటు చేసుకోవాలన్నారు.

పాఠశాల గది నిర్మాణానికి శంకుస్థాపన

విశాలాంధ్ర - వేటపాలెం : నీలకంటపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో సోమవా రం సర్వ శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో మంజూరు చేసిన నూతన తరగతి గది నిర్మాణానికి శంకుస్థాపన జరిగింది. పాఠశాల విద్యార్థుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంతో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఈ నిర్మాణం ఎంతగానో ఉపకరిస్తుందని విద్యావర్గాలు తెలిపాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఎ. స్వప్న, పాఠశాల నిర్వహణ సంఘం అధ్యక్షుడు ఎస్. శివయ్య, కాంట్రాక్టర్ కొండలరెడ్డి, గ్రామ పెద్దలు డి. వెంకటసుబ్బారావు, పి. వెంకట సుబ్బారావు (బుల్లయ్య), ఒలుకుల వరప్రసాదరావు, పి. సుబ్బారావు, పి. హనుమంతరావు పాల్గొన్నారు.

పాడి పరిశ్రమ అభివృద్ధి ప్రాధాన్యం

విశాలాంధ్ర - రేపల్లె : వ్యవసాయం తర్వాత రెండవ స్థానముగా ఉన్న పాడి పరిశ్రమకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతాంగానికి అండగా ఉంటున్నారని టిడిపి నేత అనగాని శివప్రసాద్ అన్నారు. సోమవారం ఇసుకపల్లి పాల ఉత్పత్తిదారుల ప్రోత్సాహక బహుమతుల కార్యక్రమంలో అనగాని శివప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి పరిశ్రమను అభివృద్ధి చేసుకోవడానికి ప్రతి కుటుంబం శ్రద్ధ తీసుకోవాలని, కుటుంబానికి సరిపడ పాలు, పెరుగు, నెయ్యి, వాడుకొని మిగిలిన పాలను పాల కేంద్రాలకు పోస్తే ఇంటికి ఆదాయం, ఒంటికి పోషకాహారం లభిస్తోందని తద్వారా కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం పాల ఉత్పత్తిదారులకు బహుమతులు పంపిణీ చేశారు. ఇసుకపల్లి పాల ఉత్పత్తిదారుల వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు ము త్తవరపు స్వతంత్ర తేజకుమార్, సిహెచ్. ప్రశాంత్, నాంచారావు, వీర శంకర్, యానాది రావు, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

డ్రైనేజీ వ్యవస్థలో పైపులైన్లు ఏర్పాటు

విశాలాంధ్ర - సంతమాగులూరు : పాతమాగులూరులో ఇటీవల కాలంలో కురిసిన వర్షాలకు వ్యర్థాలు పేరుకుపోయి మురుగునీరు రహదారిపై చేరుతోంది. ఈ సమస్య పరి ష్కారానికి సర్పంచ్ జిర్రా విజయబాబు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. సైడు కాలువల్లో పూడి కతీత పనులు చేపట్టారు. జేసీబీతో గ్రామంలో నుంచి ప్రధాన రహదారి వరకు కాలువ తవ్వించారు. అందులో సిమెంటు పైపులు ఏర్పాటు చేసి, మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపారు.

1112 మంది రైతులకు నష్టం

విశాలాంధ్ర - జె.పంగులూరు : ఇటీవల సంభవించిన మొంథా తుఫాన్ కారణంగా జెపంగులూరు మండలంలో మొత్తం 1112 మంది రైతులు పంటలు నష్టపోయారని మండల వ్యవసాయ అభివృద్ధి అధికారి డి.సుబ్బారెడ్డి తెలిపారు. మండలంలో పంటలు నష్టపోయిన పొలం విస్తీర్ణం రైతుల సంఖ్యను గణన చేశారు. వరాలు మినుము 1039 సాగు చేసిన రైతుల 1843 ఎకరాలలో నష్టపోయారని రూ. 1,11,75000, 45 మంది రైతులు పత్తిసాగు 74.78 ఎకరాలలో సాగు చేశారని రూ. 7,55,500 నష్టం అంచనా వేశారని, 28 మంది రైతులు 68 ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేయగా రూ.412500 నష్టం వాటిల్లినట్లు గుర్తించామన్నారు. పంట నష్టం అంచనా విలువ రూ. 1,23, 43000గా రైతుల జాబితాను ఉన్నతాధికా రులకు పంపించడం జరిగిందని వ్యవసాయ అధికారి డి.సుబ్బారెడ్డి తెలిపారు.

వైకాపా ప్రజా ఉద్యమం పోస్టర్ల ఆవిష్కరణ

విశాలాంధ్ర - చీరాల రూరల్ : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీల ప్రైవేటీ కరణకు వ్యతిరేకంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ఉద్యమం ర్యాలీ పోస్టర్ ను చీరాల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కరణం వెంకటేష్ మండలం లోని రామకృష్ణాపురం క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మెడికల్ కళాశాలలను ప్రైవేటుకు అప్పచెబితే పేద ప్రజలు, విద్యార్థులు తీవ్రంగా నష్ట పోతారన్నారు. ఈ కార్యక్రమంలో చీరాల నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

బాలుడి వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర - బాపట్లటౌన్: పసి బాలుడి వైద్య ఖర్చులకోసం స్నేహితుల సహాయ సహకారాల తో బాలుడికి ఆర్థిక సాయం అందజే శామని ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు బండ్రెడ్డి గోపి అన్నారు. బాపట్ల పట్టణం వెంగళవిహార్‌కు చెందిన ఆనంద్ దంపతులకు నాలుగు రోజులు కిందట బాబు జన్మించాడు. శ్వాసకోస సమస్యతో వైద్యశాలలో మెరుగైన చికిత్స అందించడం కోసం సుమారు రూ.8 లక్షల ఖర్చు అవుతుందని వైద్యులు చెప్పారని తల్లిదండులు తెలిపారు.ఈ నేపథ్యంలో ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ తరుపున ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా బండ్రెడ్డి గోపి మాట్లాడుతూ బాలుడి ఆరోగ్య సమస్యని తెలుసుకున్న ఆర్గనైజేషన్ సభ్యులు తమ దృష్టికి తీసుకురావడంతో ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ద్వారా ఆర్థిక సహాయం బాలుడి కుటుంబ సభ్యులకు అందించామ న్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు, కోశాధికారి జోగి సువర్ణ రాజు, భీమా కోటేశ్వరరావు, యాసం రాజా రమేష్, బొగ్గవరపు శివ,కరీం, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

పేకాట రాయుళ్ళ అరెస్టు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : మండలంలోని పుల్లాయిపాలెం పంచాయితీ నక్కలవారిపాలెం గ్రామ పొలాల్లో సోమవారం సాయంత్రం 4 గంటల సమయంలో పేకాట ఆడుతున్న 14 మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి ఒక లక్ష అరవై తొమ్మిది వేల తొమ్మిది వందల నలభై రూపా యల మొత్తాన్ని 14 సెల్ ఫోన్లను, మూడు బైకులను స్వాధీనం చేసుకున్నట్లు చీరాల రూరల్ ఈపురుపాలెం ఎస్సై ఏ చంద్ర శేఖర్ తెలిపారు. కేసు నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపై చెరువుల తలపిస్తున్న వర్షపు నీరు

విశాలాంధ్ర - బల్లికురవ : మండలంలో కొప్పెరపాడు గ్రామంలో హైస్కూల్‌కి వెళ్లే రోడ్డు మార్గం వర్షపు నీరుతో చెరువును తలపిస్తుంది. ఇటీవల తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు గ్రామంలో నలుదిక్కుల సైడు డ్రైనే జ్ కాలవలు లేకపోవడంతో వర్షపు నీరు రోడ్డుపై ప్రవ హిస్తున్నాయి. రోజులు గడిచిన వర్షపు నీరు రోడ్డుపై ఉండ టంతో దుర్వాసన వెదజల్లుతుందని రోడ్డు మార్గాన నడ వాలంటే ముక్కు మూసుకొని పోవాల్సి వస్తుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే జిల్లా పరిషత్ హైస్కూల్‌కు చదువుకోవడానికి విద్యార్థులు నలుమూలల నుంచి వస్తూ ఉంటారని ఈ రోడ్డు మార్గాన నడవాలంటే ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అలాగే గృహాల మధ్య వర్షపు నీరు ఉండటంతో దోమల సీజన్ కావడంతో వర్షపు నీటిలో దోమలు వ్యాపించి దోమల బారిన పడుతున్నామని గ్రామస్తులు వాపోతున్నారు. సంబంధించి న అధికారులు ఇప్పటికైనా నూతన డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని కోరుతున్నారు.

యువతకు ఉద్యోగ కల్పనే కూటమి ప్రభుత్వ ధ్యేయం

-మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

విశాలాంధ్ర-కొండపి : ప్రకాశం జిల్లా కొండపి మండలం నెన్నూరుపాడు లో ఎం.ఎస్.ఎం.ఈ పార్క్ ఏర్పాటు శుభ పరిణామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.. రాష్ట్ర మంత్రి స్వామి సోమవారం ఒక ప్రకటన ద్వారా వివరించారు. రాష్ట్ర యువతకు ఉపాధి, ఉద్యోగాలు కల్పించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ దేశ విదేశాలు తిరిగి పరిశ్రమలు పెట్టుబడులు తీసుకొస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రేపు కనిగిరి పర్యటనలో రాష్ట్రవ్యాప్తంగా పలు చోట్ల ఎం.ఎస్. ఎం. ఈ పార్కులకు వర్చువల్ గా శంకుస్థాపన చేయనున్నారు. అందులో భాగంగా ప్రకాశం జిల్లా కొండపి మండలం నెన్నూరుపాడులో రూ.7 కోట్ల పెట్టుబడులతో ఎం.ఎస్.ఎం.ఈ పార్కుకి శంకుస్థాపన చేయనున్నారు. ఈ ఎం.ఎస్.ఈ పార్క్ ద్వారా కొండపి నియోజకవర్గంలోని యువతకు ప్రత్యక్షంగా, పరోక్షంగా వందలాది ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని మంత్రి తెలిపారు. పార్కు స్థలాన్ని ఒంగోలు ఆర్డీవో సోమవారం స్థానిక ఎమ్మార్వో తో కలిసి పరిశీలించారు.

లింగన్నపాలెంలో ఏర్పాట్లను పరిశీలించిన కోటపాటి

విశాలాంధ్ర-పామూరు : పీసీపల్లి మండలం లింగన్నపాలెంలో ఎంఎస్ఎంఈ పార్క్ ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం వస్తున్నారు. సందర్భంగా సోమవారం సాయంత్రం కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డితో కలసి ఏర్పాట్లను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్దన్‌రావు పరిశీలించారు.

రాష్ట్ర మైనారిటీ కమిషన్ సభ్యులుగా కపిల్‌బాషా

విశాలాంధ్ర-ఒంగోలు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీ కమిషన్ సభ్యులుగా షేక్ కపిల్‌బాషాను రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వ నియమించింది. ఈ మేరకు సోమవారం వివిధ కార్పొరేషన్ డైరెక్ట్‌లతోపాటు మైనార్టీ కమిషన్ డైరెక్టర్లను ప్రభుత్వం ప్రకటించింది. ఒంగోలు నగరానికి చెందిన కఫిల్ బాషా గతంలో ఒంగోలు మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడిగా, రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ గా పదవులను నిర్వహించారు. తెలుగుదేశం పార్టీకి నిబద్ధత కలిగిన కార్యకర్తగా నాయకుడిగా ఎన్నో సేవలను అందించారు. కపిల్ బాషా సేవలను గుర్తించిన ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు మైనార్టీ ఫైనాన్స్ కమిషన్ సభ్యులుగా ఆయన పేరును సిఫార్సు చేశారు.

ఎమ్మెల్యే దామచర్లకు కృతజ్ఞతలు :-

రాష్ట్ర మైనార్టీ కమిషన్ సభ్యులు గా నియామకం కొరకు తన పేరును సిఫార్సు చేసి సహకరించిన ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు కు కఫిల్ భాష కృతజ్ఞతలు తెలియజేశారు.

పార్క్‌ప్రారంభోత్సవాన్ని జయప్రదం చేయండి

విశాలాంధ్ర - ఒంగోలు : ప్రకాశం జిల్లా పీసీపల్లి మండలం లక్ష్మక్కపల్లి పంచాయతీ పరిధిలోని లింగన్నపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన పార్క్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం ప్రారంభిస్తారని మాజీ కనిగిరి ఏఎంసీ చైర్మన్, సీనియర్ టీడీపీ నాయకులు దారపునేని చంద్రశేఖర్ రెడ్డి, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు బైరెడ్డి జయరామి రెడ్డి సోమవారం సంయుక్తంగా ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు తీసుకున్న ఈ నిర్ణయంతో స్థానికంగా ఉండే నిరుద్యోగులకు భారీ స్థాయిలో ఉద్యోగాలు లభించి ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని హర్షం వ్యక్తం చేశారు. కార్యకర్తలు, నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న ఎన్‌ఆర్‌ఇజిఎస్ ఏపీవో

లక్ష్యం చేసుకొని మానసికంగా వేధిస్తున్నారు

ఏపీవో వ్యవహారంపై ఆవేదన వ్యక్తం చేసిన

కొందరు టీఏలు,ఎఫ్ఏలు

విశాలాంధ్ర - తర్లుపాడు : ఫీల్డ్ అసిస్టెంట్ ప్రమేయం లేకుండా టీఏ శివారెడ్డి,సిఓ నాగార్జున రెడ్డి బిల్లులు చేస్తున్నరని ఉపాధి హామీ కార్యాలయంలో సోమవారం ఫీల్డ్ అసిస్టెంట్లకు,ఏపీవో రమణి మధ్య వాగ్వాదం జరిగింది.వీరి మధ్య వాగ్వాదం తార స్థాయికి చేరడంతో పక్కనే సమావేశం హాల్లో మండల సర్వసభ్య సమావేశానికి వచ్చిన అధికారులు,నాయకులు అక్కడకు చేరుకొని వివాదాన్ని నివారించుటకు ఎవరు కూడా ప్రయత్నించలేదు.ఆ సంఘటనను ప్రతి ఒక్కరు చూస్తూ ప్రేక్షక పాత్ర పోషించారు.ఏపీఓ రమణి వ్యవహారశైలిపై ఫీల్డ్ అసిస్టెంట్‌లు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ఏపీఓ రమణి అంతా నా ఇష్టం.. అడగడానికి మీరెవరు.. ఇక్కడ నా మాటే శాసనం.. నేను చెప్పింది జరిగి తీరాలి.అని ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ,ఫీల్డ్ అసిస్టెంట్‌ల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారని,ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ఏపీఓ రమణి నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని,ఫీల్డ్ అసిస్టెంట్‌ల ఆరోపణలు చేస్తున్నారు.టర్మినేషన్ ఉత్తర్వులు లేకుండానే ఫీల్డ్ అసిస్టెంట్‌లను వాట్సాప్ గ్రూపుల నుంచి తొలగిస్తున్నారని,వీడియో కాన్ఫరెన్స్‌లకు హాజరు కాకుండా నిరోధిస్తున్నారని ఫీల్డ్ అసిస్టెంట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కార్యాలయంలోకి విధులు నిర్వహించడానికి వచ్చిన ఫీల్డ్ అసిస్టెంట్‌ను ఉద్దేశించి 'ఆఫీసులోకి రావడానికి నీవెవరు.. అంటూ దురుసుగా టర్మినేషన్ కాని ఫీల్డ్ అసిస్టెంట్‌ల నుండి డబ్బులు డిమాండ్ చేస్తున్నారనే తీవ్ర ఆరోపణలు కూడా ఉన్నాయి.తనను ఎవరూ ఏమీ చేయలేరంటూ ఏపీఓ బహిరంగంగా వ్యాఖ్యానిస్తున్నట్లు ఫీల్డ్ అసిస్టెంట్‌లు వాపోతున్నారు. కలుజువ్వలపాడు పంచాయతీ పరిధిలోని ఓబాయిపల్లి గ్రామంలో జరిగిన పండ్ల మొక్కల పెంపకం బిల్లుల చెల్లింపు వ్యవహారం,అవకతవకలు ఈ వివాదానికి మూలకారణమైంది.ఫీల్డ్ అసిస్టెంట్ ప్రమేయం లేకుండానే,చనిపోయిన మొక్కలు గల లబ్ధిదారులకు కూడా బిల్లులు చెల్లించారనే ఆరోపణలు ఉన్నాయి.వర్క్ ఐడీలు 1383590, 1391507 లకు పండు ట్రాన్స్ఫర్ ఆర్డర్ (ఎఫ్‌టీఓ) చేశారని సమాచారం.మొక్కలు బతికి ఉన్న నిజమైన రైతులకు మాత్రం ఎఫ్‌టీఓ చేయకుండా కార్యాలయం చుట్టూ తిప్పుకుంటున్నారని,న్యాయం జరగడం లేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ఈ విషయంపై విచారణ నిమిత్తం కార్యాలయానికి వచ్చిన కలుజువ్వలపాడు ఫీల్డ్ అసిస్టెంట్ రామకృష్ణారెడ్డిని ఏపీఓ రమణి నువ్వు ఎవరు నన్ను అడగడానికి ఆఫీస్‌లో నుంచి బయటకు పో అంటూ రెచ్చిపోయినట్లు తెలిసింది.బిల్లుల చెల్లింపులో అక్రమాలకు టీఏ శివారెడ్డి,సీఓ నాగార్జునరెడ్డి ప్రమేయం కూడా ఉందని ఆరోపణలు ఉన్నాయి. సీఓ నాగార్జునరెడ్డి మధ్యవర్తిగా వ్యవహరిస్తూ డబ్బులు వసూలు చేస్తున్నారని,లంచం ఇవ్వలేదనే నెపంతో బతికి ఉన్న మొక్కలు గల రైతులకు బిల్లులు చెయ్యడం లేదని ఎఫ్ఏ రామకృష్ణారెడ్డి ఆరోపించారు.సీఓ,టీఏ కలిసి ఫీల్డ్ అసిస్టెంట్ ప్రమేయం లేకుండా బిల్లులు చేసి,ఆ తప్పును ఎఫ్ఏ రామకృష్ణారెడ్డిపై నెడుతున్నారన్నారు. ఈ పరిణామాలపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి మరి.

శివనామస్మరణతో మారుమ్రోగిన భైరవకోన

విశాలాంధ్ర-సిఎస్ పురం : జిల్లాలోని ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన పర్యాట కేంద్రమైన భైరవకోన మూడవ కార్తీక సోమవారం కావడంతో భక్తులు పర్యాటకులు కేరింతలతో మరియు శివనామ స్మరణతో భైరవకోన మారుమోగిపోయింది మూడవ కార్తీక సోమన సందర్భంగా రాష్ట్రంలోని కడప గుంటూరు జిల్లా నుండి భక్తులు పర్యాటకులు విద్యార్థులు వేలాదిమంది తరలిరావడంతో భైరవకోన పరిసర ప్రాంతం భక్తులతో కొలహలంగా మారింది భైరవకోనకు వచ్చిన భక్తులు పర్యాటకులు ముందుగా భైరవకోనలోలోని జలపాతాన్ని సందర్శించిన మహిళలు పెద్ద ఎత్తున కార్తీక దీపాలు వెలిగించారు అనంతరం కాలభైరవ స్వామిని శివలింగాలను త్రిముక దుర్గంబ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు భైరవకోనలోని భక్తులకు పర్యాటకులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా భైరవకోన దేవ స్థలం చైర్మన్ ముప్పాళ్ళ శ్యామసుందర్ రాజు భైరవకోన దేవస్థానం ఈవో వంశీకృష్ణారెడ్డి ఏర్పాట్లు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

నటరాజ కళా కేంద్రం కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర-మద్దిపాడు : నటరాజ కళాకేంద్రం నూతన కమిటీ ఏకగ్రీవంగా సోమవారం ఎన్నిక జరిగింది గౌరవాధ్యక్షులుగా ఉప్పుగుండూరి నాగేశ్వరరావు, నూతన అధ్యక్షునిగా ఆరి సూర్యనారాయణ, ఉపాధ్యక్షునిగా కాకుమాను సుబ్బారావు ప్రధాన కార్యదర్శిగా దేవరశెట్టి ఎలమంద ఉప కార్యదర్శిగా షేక్ అబ్దుల్ కలాం కోశాధికారిగా నవ్వులూరి శివకృష్ణ కన్వీనర్ గా గంగిశెట్టి నరసింహారావు సభ్యులుగా యాహసం నూనె లక్ష్మీ ప్రసన్న కనపర్తి సుబ్బారావు పాడిబండ్ల వెంకటసుబ్బయ్య కటకం వెంకటేశ్వర్లు నూతలపాటి సీతారామయ్య ఏమని సుబ్బారావు గంటా కోటేశ్వర రావు పిర్ల నాగేశ్వరరావు తదితరులను నూతనంగా కమిటీగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు ఆరే సూర్యనారాయణ మాట్లాడుతూ నటరాజ కళాకేంద్రం పూర్వవైభం తీసుకొచ్చేందుకు తమ వంతు కృషి చేస్తానని తెలిపారు అనంతరం గౌరవ అధ్యక్షులు ఉప్పుగుండూరు నాగేశ్వరరావు నూతన అధ్యక్షుని సభ్యులు ఘనంగా సత్కరించారు.

ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : ప్రధాన మంత్రి సురక్షా మాతృత్వ అభియాన్ కార్యక్రమం చింత ల వైద్యాధికారి డాక్టర్ యాగ్నిక్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఇందులో భాగంగా చింతల పరిధిలో 15 మంది గర్భిణీలు హజరయ్యారు. అన్ని రకాల రక్త పరీక్షలు చేసి అవసరమైన వారికి సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

యువకుడి అదృశ్యం

విశాలాంధ్ర-పుల్లలచెరువు : మండలంలోని పిడికిటవారిపల్లి గ్రామానికి చెందిన పుచ్చకాయల నాగేంద్రబాబు (19) తండ్రి వెంకటేశ్వర్లు యాదవ కులానికి చెందిన ఈ యువకుడు నవంబర్ 5వ తేదీ మధ్యాహ్నం సుమారు 12 గంటల సమయంలో ఇంటి నుండి ఎవరికి చెప్పకుండా బయటకు వెళ్లిపోయాడు. అప్పటి నుండి ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. ఆచూకీ ఎవరికైనా తెలిసినట్లయితే వెంటనే 91211 02195 నెంబర్ కి సమాచారం ఇవ్వవలసిందిగా ఆయన కోరారు.

స్వాములకు నిత్య అన్నదానం

విశాలాంధ్ర-చీమకుర్తి : బి.వి.ఎస్.ఆర్. కళ్యాణమండపంలో కార్తీక సోమవారం నుండి సర్వదీక్షా స్వాములకు నిత్య అన్నదానం ఏర్పాటుచేసిన జిల్లా పరిషత్ చైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ప్రకాశం జిల్లా వైయస్సార్సీపి అధ్యక్షులు మరియు దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి మరియు నందిని స్వాములకు అన్నదానం ప్రారంభించారు.

నందిపాడులో విద్యుత్ ఇక్కట్లు...?

పట్టించుకోని హెల్పర్లు

విశాలాంధ్ర-మద్దిపాడు : నందిపాడు లో త్రీ ఫేస్ కరెంటు లేక విద్యుత్ మోటర్లు పనిచేయక తాగునీరు కోసం గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. విద్యుత్ అధికారులకు గ్రామ హెల్పర్లకు చెప్పిన వారు పట్టించుకోలేదని గ్రామస్తుల ఆరోపిస్తున్నారు. విద్యుత్తు మోటార్లతో పాటు పంపులు కూడా పనిచేయలేదు. దీంతో తాగునీరు తెచ్చుకోవాలంటే ప్రజలు అర కిలోమీటర్ పోవాల్సి వస్తుంది. మూడు రోజుల నుండి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని విద్యుత్ హెల్పర్ దృష్టికి తీసుకువచ్చిన ఆయన పట్టించుకోలేదు. సాఫ్ట్వేర్ ఇంజనీర్లు కంప్యూటర్లు పనిచేయక అవస్థలు ఎదుర్కొన్నారు. చుట్టుపక్కల గ్రామాలకు సాఫ్ట్వేర్ ఇంజనీర్లు విధులు నిర్వహించుకున్నారు. లైట్లు కూడా లోగా వెలగడంతో టీవీలో ప్రజలు మిక్సీలో పని చేయకపోవడంతో తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి త్రీఫేస్ కరెంటు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజల కోరుతున్నారు.

మోడల్ కళాశాలల అక్రమాలపై నిగ్గు తేల్చండి

- ప్రిన్సిపల్ సరళ వైస్ ప్రిన్సిపల్ శామ్యూల్‌జాన్‌లపై చర్యలు తీసుకోండి
- సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ

విశాలాంధ్ర - బాపట్ల : మోడల్ కాలేజీ అక్రమాలపై నిగ్గు తేల్చలాని ప్రిన్సిపల్ జె. సరళ వైస్ ప్రిన్సిపల్ జి.శామ్యూల్ జాన్‌లపై చర్యలు తీసుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ అన్నారు. చీరాల మండలం ఈపురు పాలెం ఆంధ్రప్రదేశ్ మోడల్ కాలేజీ హైస్కూల్ ప్రిన్సిపల్ వైస్ ప్రిన్సిపల్ అవినీతి అక్రమాలపై సమగ్రంగా విచారణ జరిపి కఠినంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో విద్యార్థులతో పాటు కలెక్టర్‌ను కలిసిన ఆయన మోడల్ కాలేజీ అక్రమాలను కలెక్టర్‌కు వివరించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో విద్యార్థుల నుంచి చట్ట విరుద్ధంగా వేల రూపాయలు ఫీజులు పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని, కాలేజీ హైస్కూల్ మొత్తం విద్యార్థులు రోజువారి 150 మంది మాత్రమే మిడ్ డే మిల్స్ వినియోగించుకున్నప్పటికీ భోజన వసతి పేరుతో 470 మంది విద్యార్థులను లెక్క చూపిస్తూ ప్రజాధనం లూటీ చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

మోడల్ కాలేజీ విద్యార్థులు మా ట్లాడుతూ కళాశాలలో జరుగుతున్న అవినీతి అక్ర మాలపై అధికారులకు ఫిర్యాదు చేశామని విద్యా ర్థులను బెదిరిస్తూ మీ భవిష్యత్తు మా చేతుల్లో ఉందని మా చేత నిర్బంధంగా వారికి అనుకూ లంగా లెటర్స్ రాయించుకొని మమ్మల్ని వేధింపుల కు గురి చేస్తున్నారని వారు ఆరోపించారు.

విద్యార్థులతో ఎమ్మెల్యే ఏలూరి

విశాలాంధ్ర - పర్చూరు : మండలంలోని అన్నంబొట్లవారిపాలెం గ్రామంలో ఓ వివాహ వేడుకకు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు హాజర య్యారు. ఏదుబాడు నుంచి అన్నంబొట్లవారిపాలెం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు వస్తున్న విద్యార్థులు ఎమ్మెల్యే ఏలూరుకి గుడ్ మార్నింగ్ సార్ అంటూ పిల్లలు సెల్యూట్ చేశారు. దీంతో ఎమ్మెల్యే ఏలూరి వేరీ గుడ్ మార్నింగ్ అంటూ...ఒక్కొక్కరిని స్కూల్, ఊరు, తరగతి వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబు సారధ్యంలో విద్యలో పెను మార్పులు చేశారని... నూతనంగా రంగుల యూనిఫా తీసుకొచ్చారని ఎలా ఉందని అడిగారు. దీనికి వారు చాలా బాగుందని సమాధానం ఇచ్చారు. పిల్లలు చెప్పిన సమాధానాలపై ఎమ్మెల్యే ప్రశంసించారు.చిన్నారుల ధైర్యం, మాట్లాడే తీరు, నాయకుడి ఎదుటనూ తమ అభిప్రాయాలు ధైర్యంగా చెప్పడం అక్కడి పెద్దలను ఆశ్చర్యపరిచింది.

ఏపిడబ్లుజేఎస్ బాపట్ల జిల్లా అధ్యక్షుడుగా కూరేటి శ్రీనివాసరావు

విశాలాంధ్ర - చెరుకుపల్లి : ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ బాపట్ల జిల్లా అధ్యక్షుడుగా చెరుకుపల్లికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ కూరేటి శ్రీనివాసరావు ఎంపికయ్యారు. ఆదివారం గుంటూరు పెంక్షనర్స్ భవన్‌లో ఏపీ డబ్లుజేఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సంస్థ నూతన కార్యవర్గం ఏర్పాటు చేశారు. దీనిలో భాగంగా బాపట్ల జిల్లా అధ్యక్షుడుగా కూరేటి శ్రీనివాసరావుని ఎన్నుకున్నారు. ఇప్పటి వరకు అధ్యక్షుడుగా కొనసాగిన భట్టిప్రోలుకు చెందిన యర్రంశెట్టి వేణుగోపాలరావుని రాష్ట్ర కార్యవర్గంలో ఎంపిక చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు శ్రీనివాసరావు సోమవారం మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో తన శాయశక్తులా కృషి చేస్తానని, నాపై ఉంచి నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ యూనియన్ బలోపేతం చేసేందుకు సహా జర్నలిస్ట్ లందరినీ కలుపుకుని ముందుకు వెళ్తానన్నారు. అలాగే తనకు ఈ పదవి రావడానికి కృషి చేసిన ప్రతీ ఒక్కరికీ ధన్య వాదాలు తెలిపారు. ముఖ్యంగా రాష్ట్ర యూనియన్ అధ్యక్షుడు రామకృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు.

నేడు ముఖ్యమంత్రి సభను జయప్రదం చేయండి:యారవ

విశాలాంధ్ర-పామూరు : కనిగిరి నియోజకవర్గం పెద చెర్లోపల్లి మండలం లింగనపాలెం లో ఎంఎస్ఎంఈ పార్కు ప్రారంభోత్సవాన్ని మన రాష్ట్రం సీఎం నారా చంద్రబాబు నాయుడు మంగళవారం ఉదయం చేయనున్నారని కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్ సోమవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు.

వైద్యురాలి నిర్లక్ష్యం.. గర్భంలోనే శిశువు మృతి

- విషమంగా బాలింత ఆరోగ్యం
- వైద్యురాలిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు ఫిర్యాదు

విశాలాంధ్ర - బాపట్ల : వైద్యురాలి నిర్లక్ష్యం వలనే శిశువు గర్భంలోనే శిశువు మృతి చెందారని వైద్యురాలిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్‌కు మహిళలు ఫిర్యాదు చేశారు. వివరాల్లో కెళితే రేపల్లె నియోజకవర్గ పరిధిలోని నిజాంపట్నం గ్రామానికి చెందిన గర్భవతిని ప్రసవం కోసం నిజాంపట్నం ప్రభుత్వ ఆసుపత్రికి గత నాలుగు రోజుల క్రితం కుటుంబీకులు తీసుకు వచ్చారు. అయితే నిజాంపట్నం ప్రభుత్వాసుపత్రి వైద్యురాలు అనుష ఆసుపత్రికి రాకుండానే నర్సుల చేత ఫోన్‌లో చెప్పిన వైద్యం చేస్తూనే ఉన్నారని తెలిపారు. గర్భిణీకి పురిటి నొప్పులు తీవ్రంగా రావటంతో డాక్టర్ అందుబాటులో లేకపోవటంతో తెనాలి తీసుకుని వెళ్లాలని సిబ్బంది తెలపగా తెనాలి పెద్దాసుపత్రికి తీసుకు వెళ్లామని చెప్పారు. అయితే అక్కడ పరీక్షించిన వైద్యులు గర్భంలోనే శిశువు మృతి చెందిందని తల్లి పరిస్థితి కూడా విషమంగా ఉందని ఐదు గురు సంతకం చేస్తేనే వైద్యం ప్రారంభిస్తామని తెలిపారన్నారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి విషమంగానే ఉందని కుటుంబీకులు కన్నీటి పర్యాంతమయ్యారు.

ఆసుపత్రికి రాకుండానే శిశువు మృతికి కారణమైన వైద్యురాలిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరామన్నారు.

నేడు కేంద్ర బృందం పర్యటన

విశాలాంధ్ర - కారంచేడు : మొంథా తుఫాను ప్రభావంతో కారంచేడు మండలంలో దెబ్బతిన్న పంట పొలాలు, కాలువలు, వాగులను జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్‌కుమార్ సోమవారం ప్రత్యక్షంగా పరిశీలించారు. ముందుగా కారంచేడు ప్రాంతంలోని పంట నష్టాలను పరిశీలించిన ఆయన, తరువాత కొమ్మూరు కాలువకు గండి పడిన చోటు, స్వర్ణ గ్రామంలో స్వర్ణ కాలువ పొంగి కొమ్మూరు కెనాల్లో కలిసిన ప్రాంతం, తరువాత కప్పల వాగు, పర్చూరు వాగులో గండ్లు పడిన ప్రాంతాలను పరిశీలించారు. తుఫాను ప్రభావం వలన జిల్లాలో ఏర్పడిన నష్టాలపై కేంద్ర బృందం మంగళవారం పర్యటించనున్న నేపథ్యంలో వారి పర్యటనకు సంబంధించిన మార్గపటాన్ని తాసిల్దార్ నాగరాజు బృందం సిద్ధం చేశారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్సీ వెంకటరత్నం, డ్రైనేజీ ఈఈ మురలీకృష్ణ, ఎంపీడీవో, ఇరిగేషన్ డ్రైనేజీ శాఖ డిఈ లు,ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

తెలుగు భాషకు సి.పి.బ్రౌన్ క్రౌన్

ప్రిన్సిపాల్ గంగాధర్‌రావు

విశాలాంధ్ర - వేటపాలెం : సర్ సి.పి. బ్రౌన్ తెలుగు భాషకు నిజమైన క్రౌన్ అని బండ్ల బాపయ్య హిందూ జూనియర్ కళాశాల ప్రిన్సి పాల్ ములకల గంగాధర్‌రావు అన్నారు. ఈ నెల 10 సి.పి. బ్రౌన్ జయంతిని రాష్ట్ర పండుగగా జరుపుతున్న సందర్భంగా హై స్కూల్, జూనియర్ కళాశాల విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. బ్రౌన్ కడప జిల్లా డిప్యూటీ కలెక్టర్ గా పనిచేసిన కాలంలో రాయలసీమలో 1932 డొక్కల కరువు సమయంలో తన స్వీయ ఖర్చులతో ప్రజలకు చేసిన సేవలు అపూర్వమని తెలిపారు. బ్రౌన్ తెలుగుభాష అభివృద్ధికి 30 ఏళ్ళపాటు అంకితభావంతో సేవలు చేసి వేమన పద్యాలను సేకరించి గ్రంథీకరించడంతో పాటు తెలుగు నిఘంటువు, తెలుగు-ఇంగ్లీష్ భాషా నిఘంటువులను రూపొందించారని చెప్పారు. లండన్ ఇండియా హౌస్ లైబ్రరీలో ఉన్న దక్షిణ భారత భాషల 2106 గ్రంథాలను మద్రాస్ తెప్పించి శ్రీమద్ భాగవతం, ఆంధ్ర మహా భారతంపై చేసిన పరిశోధన అపూర్వమని వివ రించారు. కళాశాల అధ్యాపకులు చేగూడి అశోక్ బాబు, కే. ఉషారాణి, హై స్కూల్ ఇంగ్లీషు మీడి యం ఇంచార్జ్ బి. సుబ్బారావు పాల్గొన్నారు.

వైసీపీ 'ప్రజా ఉద్యమం' గోడపత్రాల ఆవిష్కరణ

విశాలాంధ్ర - సంతమాగులూరు : ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకంగా వైఎస్సార్ సీపీ తలపెట్టిన 'ప్రజా ఉద్యమం' నిరసన, ప్రదర్శనలను జయప్రదం చేయాలని ఆ పార్టీ సంతమాగులూరు మండల కన్వీనర్ ఊట్ల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. సోమవారం పుట్టావారి పాలెంలోని గంగమ్మ ఆలయం వద్ద వైసీపీ నేతలు, కార్యకర్తలతో కలిసి ప్రజా ఉద్యమం గోడ పత్రాలను ఆవిష్కరించారు. అద్దంకి వైసీపీ సమన్వయకర్త డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఈ 12న అద్దంకి పట్టణంలో 'ప్రజా ఉద్యమం' నిరసన ర్యాలీ చేపడుతున్నట్లు పేర్కొన్నారు. బాపట్ల జిల్లా రైతు విభాగం కార్యనిర్వాహక సభ్యులు కేసరి చెన్నారెడ్డి, మండల వైసీపీ నేతలు గడ్డం సుబ్బారెడ్డి, మామిళ్లపల్లి చంద్రమౌళి, వెంకయ్య, పాతమాగులూరు బండి కోటిరెడ్డి, బుజ్జి, సురేంద్ర, వెంకటేష్ యాదవ్ పాల్గొన్నారు.

కేంద్ర బృందం సభ్యులకు కలెక్టర్ స్వాగతం

విశాలాంధ్ర - బాపట్ల : మొంథా తుఫాను ప్రభావంతో బాపట్ల జిల్లాలో దెబ్బతిన్న పంట పొలాలు, కాలువలను పరిశీలించేందుకు జిల్లాకు విచ్చేసిన కేంద్ర బృందం సభ్యులు కేంద్ర ప్రభుత్వం, హోం మంత్రిత్వ శాఖ,జాయింట్ సెక్రెటరీ, పౌసుమీ బసు చీరాల ఐటిసి గెస్ట్ హౌస్‌కు వచ్చారు. ఈ నేపధ్యంలో జిల్లా కలెక్టర్ డా.వి.వినోద్ కుమార్ మొక్కను అందజేసి స్వాగతం పలికారు.

రోడ్డు భద్రతా నియమాలు పాటించండి

రూరల్ సీఐ హరికృష్ణ

విశాలాంధ్ర - బాపట్ల : రోడ్డు భద్రతా నియమాలు పాటించి ప్రమాదాలు అరికట్టవచ్చని బాపట్ల సర్కిల్ సీఐ హరికృష్ణ అన్నారు. కర్లపాలెం ప్రధాన కేంద్రంలో వాహనదారులకు రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసులు కృషి చేస్తుంటే వాహనదారులు మద్యం తాగడం, సెల్ ఫోన్ మాట్లాడుతూ నడపడం, హెల్మెట్ ధరించకుండా వెళుతూ ప్రమాదాల బారిన పడుతూ రోజు రోజుకు ప్రమాదాల సంఖ్య పెంచుతున్నారన్నారు. నిబంధ నలు పాటించాలని లేని యెడల చర్యలు తీసు కుంటామని తెలిపారు. వాహనాలను నడిపే సమయంలో మద్యం సేవించడం, ఫోన్ మాట్లాడుతూ ప్రయాణించడం, హెల్మెట్ లేకుండా వెళ్లడం చాలా ప్రమాదకరమన్నారు. ప్రతిరోజు అన్ని ప్రాంతాలలో అవగాహన చర్యలు తీసుకుంటున్నామని ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు.